# ఆదాము మనలో ఒకని వంటివాడాయెను

## Man Has Become as One of Us

### ఉపోద్ఘాతము

క్రైస్తవులముగా, దేవుడు మనలను ఎందుకు, ఎలా సృజించినాడో అర్థము చేసికొని నామని మనము నిశ్చయించుకొనుచున్నాము, కాబట్టి, ఒకటి, రెండు పాఠములలో మనము చదివిన లేఖనములయందు విశ్వాసముంచుటకు, మన సొంత వివేచనతో నిర్ణయము తీసికొనవచ్చును. లేఖనములను సందార్భనుసారముగా చదువుట, విషయమును గ్రహించుట మరియు దేవుని సందేశమును విశ్వసించుట అను నేర్చు కొను మూడు పద్ధతుల చక్రమును ప్రతి సారి మనము వినియోగించినప్పుడు మన విశ్వాస ద్వారము మరికొంత విశాలముగా తెరుస్తాము. ఇది మన జీవితములను మన సృష్టికర్తయైన దేవునితో కలుపుతుంది (1 యోహాను 4:15). అదే సమయములో మనము మన బైబిలు ధ్యానమునందు మానవ జ్ఞానముపై ఆధారపడుట నుండి స్వతంత్రులమవుతాము (1 కొరింథీ. 3:20, 21) "సూర్యుని క్రింద" మానవ జీవితమును గూర్చి, "ఎందుకు, ఎలా" అను ప్రశ్నల జవాబు కొరకు దేవుని వాక్యమునందలి విశ్వాసముతో, భూమిమీద జీవితపు చీకటి కోణమును అన్వేషించుటకు మనము సిద్ధపడతాము. ఏదైన విషాదము జరిగినమీదట  మనము తరచూ అడిగే ప్రశ్న ఏమంటే; "తప్పెక్కడ జరిగినది?" కాబట్టి మనము "దేవుడు మానవులను సృజించిన తరువాత తప్పు ఎక్కడ జరిగినది?" అని అడుగుతాము. దేవుని స్వరూపము కలిగిన ఆత్మ అనుగ్రహింపబడినప్పటికి, "పాపము మరణమును ఆధారము చేసికొని ఏలెను" రోమా 5:20, 21 అని దేవుడు వివరించినట్లుగా అనేక "జీవాత్మలు" ఎందుకు "జీవిత పెట్టిలో" జీవిస్తున్నవి? దేవుడు చాలా మంచిదని" పిలిచిన తన సృష్టిని నాశనమునకు ఎందుకు అప్పగించినాడు (రోమా 8:18-23)? మనము తనవైపు నుండి కథ వినవలెనని దేవుడు ఏర్పాటు చేసినాడు.

"దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలా మంచిదిగా ఉండెను. అస్తమయమును ఉదయమును కలుగగ ఆరవదినమాయెను. ఆకాశ మును భూమియు వాటిలోనున్న సమస్తసమూహమును సంపూర్తి చేయబడెను" ఆది. 1:31-2:1.

"మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుట కును దాని కాచుటకును దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినగూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" ఆది. 2:15-17.

"దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో-ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేనిఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను." ఆది. 3:1

"స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేక మిచ్చు రమ్యమైనదియునైయుండుట చూచినప్పుడు ఆమె దానిఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడా తినెను."ఆది.3:6

"అప్పుడు దేవుడైన యెహోవా ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యిచాచి జీవ వృక్షఫలములను కూడా తీసికొని తిని నిరంతరము జీవించునేమో ..." ఆది. 3:22

"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను." రోమా 5:12

మంచి చెడులు ఎరుగుటలో ఆదాము హవ్వలు దేవుని వంటివారైరి; కాబట్టి సాతాను మరణ అధికారము పొందినాడు (హెబ్రీ. 2:15). దేవుడు మానవులను ఎందుకు, ఎలా సృజించినాడో అంతా సాతానునకు తెలుసు. మెప్పుపొంది దానిలో మహిమ పరచబడవలెనను సహజ కోరిక ఆదాము హవ్వలకు ఉన్నట్లు వాడెరుగును. దేవుడు మనలను సృజించిన విధానములోనే సాతాను ప్రజలతో పనిచేస్తాడు. కానివాడు అబద్ధాలు చెబుతాడు (యోహాను 8:44). దేవుడు మనలను సృజించిన విధానములోనే యేసు ప్రజలతో పనిచేస్తాడు (యోహాను 10:14). ఆయన "మార్గము, సత్యము, జీవము" యోహాను 14:6. మనము సృజింపబడిన విధానములోనే క్రైస్తవులము, మనలో మనము  వ్యవహరించుట నేర్చుకొనవలెను. రెండవ పాఠము చూడండి. అయినప్పటికి, మనము ఆదాము, హవ్వల నుండి వచ్చుటవలన, మనము ఆలోచించుటకు జతచేయబడిన సామర్థ్యములు కలిగియున్నాము. జీవాత్మల నాలుగు  సామర్థ్యములు పరిపక్వత చెందిన తరువాత మంచి చెడులు ఎరుగు తెలివి మానవు లందరికి సమస్యయైనది. మొదటి జంట భూమిపై దేవుని పిల్లలుగా జీవించుటకు భౌతిక దేహములలో సృష్టింపబడినారు. "మంచి చెడులు ఎరుగు" స్థాయిలో వారు తెలివికలిగి ఉండవలెనని దేవుడు కోరుకొనలేదు. తండ్రియైన దేవుడు, కుమారుడైన క్రీస్తు, పరిశుద్ధాత్ముడు, జీవితమును గూర్చి ఏది మంచి, ఏది చెడు అను తెలివిగల సామర్థ్యము కలిగిఉన్నారు (సామెతలు 15:3). అయితే వారు ఆదాము లాంటి భౌతిక దేహములలో జీవించలేదు (యోహాను 1:18). క్రీస్తు (హెబ్రీలో మెస్సీయ) మానవ రూపుదాల్చినాడు అనగా "శరీరధారి"

అయినాడు (1 యోహాను 4:2). ఆయన భూమి మీదకు వచ్చినప్పుడు ఏది మంచో, ఏది చెడో ఆయనకు తెలుసు. అయినప్పటికి, ఆదాములాంటి శరీరములో ఈ "స్థాయి తెలివి"తో జీవించు చుండగా, దేవుని చిత్తము నకు విధేయత చూపుట నేర్చుకొనవలసియున్నది. క్రైస్తవులకు రాజుగా, తన తండ్రియైన దేవునికి యాజకునిగా అర్హత పొందుట కొరకు ఇది ఆయనకు సవాలైయున్నది (హెబ్రీ. 1:8, 9; 5:7-10).

## పాఠము

"కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును" యెషయా 7:16 సమయమున్నదని యెషయా ప్రకటించినాడు. "మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" మత్తయి 18:3 అని యేసు చెప్పినప్పుడు, పిల్లలు అమాయకత్వపు దశలో జీవిస్తున్నారని యేసు సూచించినారు. ఇప్పుడు దేవుని రాజ్యమునకు చెందిన అందమైన అమాయకపు పిల్లలందరూ, వారి మనస్సులు, హృదయములు, మనస్సాక్షులు మరియు శరీరము లలో పరిపక్వత చెందిన తరువాత వారందరు పాపము చేస్తారు (లూకా 18:16). పరిపక్వత చెందిన ప్రజలందరూ ఎందుకు పాపం చేస్తారో స్పష్టముగా అర్థము చేసికొను టకు సహాయపడుట ఈ పాఠము యొక్క గురి. అయితే ముందు "పాపమనగా నేమో?" మనము తెలిసికొనవలసిన అవసరం ఉన్నది.

అజ్ఞాతిక్రమమే పాపము అని యోహాను ప్రకటించినప్పుడు, అతడు జీవనియమ మును గూర్చి మాట్లాడుచున్నాడు (1 యోహాను 3:4; 5:17). దేవుడు మానవులకు అనుగ్రహించిన చివరి నిబంధనలో ఈ చట్టము గురించే మాట్లాడబడినది (హెబ్రీ. 8:10-12). ఇది ప్రకృతి నియమము లాంటిదే, రెండు నియములు అభివృద్ధిని తెలుపు చున్నాయి. మరొక పాఠములో దీనిని గురించి ధ్యానించుదము. ఆదాము, హవ్వలు మొదటి నిబంధనను మీరినారు. ఇది ఆజ్ఞను కలిగియున్నది; కాబట్టి అది వారి పాప మైనది (రోమా 5:14). వారికి వారి పోలికలో జన్మించిన వారందరికీ ఫలితము భౌతిక మరియు ఆత్మీయ మరణము. "అందరు పాపం చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను" రోమా 5:12. అందరు పాపం ఎందుకు చేస్తున్నారంటే, పరిపక్వత చెందిన ప్రజలందరూ మంచి చెడులు ఎరుగు సామర్థ్యం కలిగియున్నారు; అయినప్ప టికి, మంచి చెడులను వివేచించు క్రమములో ప్రజలందరు పాపం చేస్తారు (రోమా 3:23).

మన భౌతిక దేహములు ఆదాము పోలికలో చేయబడినవి, కాబట్టి అవి మన భౌతిక మరణం తరువాత మంటికి తిరిగి వెళతాయి. ఆత్మీయ మరణము అనగా మనము దేవుని నుండి వేరుచేయబడియున్నాము (1 యోహాను 5:18-19). మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చినవి; కాబట్టి మనము ఎప్పుడూ ఆయనతో సహవాసం కలిగియుండవలెను. జీవమనగా ఇదే. ఈ సహవాసం లేకుండా మనము జీవముకలిగి ఉండము. మనము మరణము కలిగియుంటాము. అపొస్తలుడైన పౌలు, కొరింథులోని దేవుని సంఘమునకు క్రింది ప్రకటన చేసినాడు (1 కొరింథీ. 1:2). "ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో అలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు" 1 కొరింథీ. 15:22.

క్రైస్తవులు "క్రీస్తునందు" బ్రతికింపబడుచున్నారు. ఇది మరొక పాఠము యొక్క అంశము. పరిపక్వత చెందిన ప్రజలందరు **ఎందుకు** పాపము చేసి ఆత్మీయముగా మరణిస్తున్నారు అనునది ఈ పాఠములో మన ఆసక్తియైయున్నది. పరిపక్వత చెందు దశలో ఏదో ఒక సందర్భములో మనమందరము ఎందుకు దేవుని నుండి వేరుచేయ బడుతున్నాము? ప్రతి మానవుడు, ముందో, తరువాతో పాపి అయ్యి ఆత్మీయముగా, భౌతికముగా ఎందుకు మరణిస్తున్నాడో స్పష్టముగా అర్థము చేసికొనుటకు ఈ లేఖనముల అధ్యయనము మనకు సహాయపడుతుంది. జవాబు క్లిష్టమైనది కాదు: **"మంచి చెడ్డలు ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటివాడాయెను"** జవాబు ఇదే. ఇది జవాబు ఎందుకు అయినదో ఇప్పుడు మనము అర్థము చేసికొనెదము.

భూమిమీద ప్రజలందరూ ఆదాము నుండి వచ్చియున్నారు; కాబట్టి "ఆదాము నందు" మనమందరము మరణిస్తాము. 1 కొరింథీ. 15:44-49 చూడండి. "మనము ఆదాము అతిక్రమించినట్లు ఆజ్ఞను అతిక్రమించి పాపము చేయకపోయినప్పటికి," మనము పరిపక్వత చెందుచుండగా ప్రజలందరూ పాపలవుతారు (రోమా 5:14). ఇది ఎందుకంటె, ఆదామువలె మనము కూడ "తెలిసికొను" సామర్థ్యము కలిగి యున్నాము మరియు అధికముగా తెలిసికొనుటను బట్టి మనము బాధ్యులమై యున్నాము. మన భౌతిక శరీరములలో సమాధానము ఉండుటకు మనము అధికముగా తెలిసికొనియున్నాము. తత్ఫలితముగా పౌలు రోమాలోని పరిశుద్ధులను; దేవునితో, మనతో మనకు నిత్య సమాధానము కలిగియుండునట్లు అక్షయతను వెదకమని ప్రోత్సాహించినాడు (రోమా 2:7; ఫిలిప్పీ.1:22, 23).

ఆదాము, హవ్వలు నిబంధన అతిక్రమించినవారవుట వలన మన మందరము మంచి చెడుల తెలివి కలిగియున్నాము. మనమెరుగుట మరియు నజరేయుడైన యేసు ఎరుగుటలోని వ్యత్యాసము; ఆయన పరలోకము నుండి వచ్చినప్పుడు చెడు నుండి మంచిని ఎలా వివేచించవలెనో ఆయనకు తెలుసు. యేసునకు దేవుని చిత్తము ఇంతకుముందే తెలుసు మరియు తన తండ్రి చిత్తము మంచిదని కూడ ఆయనకు తెలుసు (మత్తయి 19:17; యోహాను 4:34; 5:19). భౌతిక శరీరములో నివసిస్తూ ఉండగా, ఆయన అలసిపోయి ఆకలిగొనినప్పుడు కూడ, ఆయన ఎదుర్కొను ప్రతి పరిస్థితిలో మంచిని ఎన్నుకొనుట ఆయన యొక్క ప్రయాసయైయున్నది. మొదట హవ్వను మోసపరచుట ద్వారా, ఆ తరువాత ఆదాము తన భార్య మాట విని మోసపో బడుట ద్వారా

సాతానుడు ప్రజల జీవితములలో తన ప్రభావమును కనుబరచినాడు (ఆది. 3:17; 2 కొరింథీ. 11:3). దేవుని కుమారుడు నరావతారుడైన తరువాత సాతాను ఆయనను చెరపట్టుకొనవలెనని చూచినాడు కాని వాడివలన కాలేదు (మత్తయి 4:1-11).

ఇప్పుడు మానవులు ఏది మంచో ఏది చెడో తెలిసికొను సామర్థ్యము కలిగి ఉన్నారు; కాబట్టి మనము జీవిత అనుభవాలను ఎదుర్కొనుచుండగా, వ్యత్యాసమును వివేచించుట నేర్చుకొను బాధ్యత కలిగియున్నాము. మన సమస్యఏమంటే, తెలిసికొను సామర్థ్యము కలిగియున్నను మనము తెలిసికొనలేము. మనమెదుర్కొను అన్ని పరిస్థితులలో ఏదిమంచో, ఏది చెడో మనమెరుగవలసిన అవసరం ఉన్నది. లెక్కయొప్ప గింపవలసిన బాధ్యత పిల్లలకు లేదు, కాని వారి తలిదండ్రులు కలిగియున్నారు. అయితే, పిల్లలు పరిపక్వత చెంది యౌవన దశలోనికి ప్రవేశించినపుడు, దేవుడుకోరు కొనిన ప్రకారము వారు మంచి చెడ్డలను ఎరుగవలెను. ఈ సందర్భములోనే, దైవ సామర్థ్యముగల అనేకమంది పిల్లల జీవితాలను సాతాను చెరపట్టుచున్నాడు. అత్యధికు లైన దేవుని ప్రజలను చెరపట్టుటలో సాతాను విజయుడైనాడు (యెషయా 43:6, 7). శేషము మిగులుతుంది, అయితే అధికముగా కోల్పోతున్నారు (రోమా 11:5, 6).

పిల్లల మొదటి లేక అతిప్రాముఖ్యమైన సమస్య, వారి ప్రాథమిక సంవత్సరములలో నేర్చుకొను విధానము. దానినే విధేయతతో నేర్చుకొనుట అంటాము. ఈ వరుస పాఠముల కొరకు "పెట్టెలో జన్మించుట" అని పేరు పెట్టబడిన ఉపోద్ఘాతపుపాఠమును దయచేసి మరల చూడండి. ఏది మంచి ఏది చెడు అని వారితలిదండ్రులు విశ్వసించు దానిపై ఆధారపడి ప్రజలందరూ పెట్టెలో పెట్టబడినారు. ఈ సమయములో పిల్లలు తమ దీర్ఘకాలిక జ్ఞాపకశక్తిలో రెండు పెద్ద జాబితాలను వృద్ధిచేసికొనుట ప్రారంభిస్తారు. పిల్లలకు మంచి చెడుల మధ్య వ్యత్యాసము తెలియదని వారి తలిదండ్రులు చెప్పగా, మోషే ద్వారా దేవుని నుండి మనము నేర్చుకొనినాము (ద్వితీ. 1:39). వారి తలి దండ్రులు, ఇతరులు వారికి చెప్పే దానిని వారు తెలిసికొని దానినే నమ్ముతారు.

పిల్లల పిన్న వయసులో "వారి జీవిత పెట్టెలో నుండి బయటకు" ఆలోచించటం ప్రారంభిస్తారు. ఇతరులు ఆలోచనలను వారు గమనిస్తారు. వారు బడికి వెళ్ళి మంచి, చెడులను గూర్చి సమాజము ఏమినమ్ముతుందో నేర్చుకొంటారు. వారి యౌవన ప్రాయములో, వారు సొంతముగా నిర్ణయము తీసికొనుటకు, వారి మనస్సులు, మన స్సాక్షులలో పరిపక్వత చెందుతారు. ప్రపంచ సమాజములలోని జ్ఞానులు, పండితులు యుగాల తరబడి ఏది మంచి ఏది చెడు అని జీవితమనగా నేమి, మరణమనగా నేమి అని నిర్ణయించుటకు ప్రయత్నిస్తున్నారు. ఇవి దేవుని ఆలోచనలో సమానార్థక ప్రశ్నలు. 1 పేతురు 3:10-12 చూడండి. సూర్యుని క్రింది జీవితము నుండి మోషే తీసికొని పోబడకమునుపు దేవుని నుండి మోషే పలికిన చివరి మాటలు ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి; "చూడుము; నేడు నేను జీవమును మేలును మరణమును కీడును నీ యెదుట ఉంచియున్నాను" ద్వితీ. 30:15.

"మంచి చెడు" అని దేవుడు ప్రకటించిన దానియందు విశ్వాసములేని పండితులు, నేడు ఈ అంశమును గూర్చి ఇంకా తత్వవిచారం చేస్తున్నారు. దాని ఫలితము లోకములోని అనేకమంది మానవ జ్ఞానము ద్వారా మలచబడిన "జీవిత పెట్టె"లో జీవిస్తున్నారు. ప్రజలు పండితుల మాటలు చెప్పుటకు ఇష్టపడతారు. ఆదాము హవ్వలు నిబంధన మీరినందున మానవజాతి మొదట వారసత్వముగా పొందిన సమస్య ఇది. అది తొందరకలుగజేసెడి సొత్తయినది. మంచి, చెడులను గూర్చి పరిపక్వత చెందిన ప్రజల అమాయకత్వమునకు పరిష్కారము, "మంచిగా అమ్ముడుపోయే జాబితాలో ఉన్న పుస్తకము" మన చేతిలో ఉంది. ఆ పుస్తకము బైబిలు. దేవుని వాక్యము నుండి మనము మంచేదో, చెడేదో తెలిసికొనవచ్చును. యోహాను ఇలా చెప్పినాడు. "ప్రియుడా, చెడు కార్యము కాక మంచికార్యము ననుసరించి నడుచుకొనుము. మేలు చేయువాడు దేవుని సంబంధి, కీడు చేయువాడు దేవుని చూచినవాడు కాడు" 3 యోహాను 11. ఆహా! ఇది ఎంత సాధారణముగా చెప్పబడినది.

జీవాత్మలమైన మనము పరిపక్వత చెందుచుండగా మనమెదుర్కొను రెండవ సమస్య, మన ప్రవర్తనపై మన మనస్సు, మనస్సాక్షి ఏది న్యాయమని తర్జన భర్జన పడు విధానము. మంచి, చెడును గూర్చి మన దీర్ఘకాలిక జ్ఞాపకశక్తిలో మనము తప్పుడు సమాచారము కలిగియున్నప్పటికి, మనము మంచిఅని నమ్మిన దానిని విడిచి పెట్టినట్లయితే, మనఅంతరంగ న్యాయవిధానము మనలను దోషులని తీర్పుతీరుస్తుంది.

> *ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒకదానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు.*
> *రోమా 2:14, 15*

మన మనస్సాక్షులు, మానవులు తమ్మును తాము తెలిసికొనుటకు అనుగ్రహింప బడిన వరాలు. మనలను మనము పరీక్షించుకొనగలము (2 కొరింథీ. 13:5). మనము నమ్ము మంచి చెడులను గూర్చి మన మనస్సులలో ఉన్న సమాచారముతో మన మనస్సాక్షులు సహకరిస్తాయి. పైన చెప్పిన లేఖనములో దీనినే పౌలు వివరించి యున్నాడు. ఇది మన మెదడులలో సంభవిస్తున్న కోర్టుకేసు లాంటిది. మొదటి కొరింథీ ఎనిమిదవ అధ్యాయములో, విగ్రహార్పితమైన మాంసమును తినుట మంచిది కాదని ఒక క్రైస్తవుడు నమ్ము పరిస్థితిని గూర్చి పౌలు చెప్పినాడు. అది విగ్రహారాధనకు

సంబంధించిన క్రియ అని ప్రకటించబడనట్లయితే, పౌలు అవగాహన ప్రకారము అది చెడ్డ సంగతి కాదు; అయినప్పటికి, వారు తినినట్లయితే, "వారి మనస్సాక్షి బలహీనమైనదై అపవిత్రమగు చున్నది"వ.7. ఇలాంటి సందర్భములోనే దయచేసి రోమా 14:22, 23 చదవండి. ఈ విషయములో మంచి, చెడులను వాటిని గూర్చి సరైన సమాచారము అతడు, ఆమె కలిగియుండ నందువలన, "క్రీస్తునందు పసిపిల్లలు" బలహీన మనస్సాక్షి కలిగి ఉంటారు.

ఏది మంచి, ఏది చెడు అను దానిని గూర్చిన క్షేత్ర అధ్యయనము, "ఉన్నత అభ్యాసము" అని పిలువబడు దానిలోనికి సాతానుకు ప్రవేశమును కల్పించినది. మంచి చెడులను గూర్చి సంక్లిష్ట బోధలు చేయుట, అభివృద్ధి పరచుటకు సాతాను ప్రజలను లోక జ్ఞానముతో ప్రభావితము చేసినాడు. కొన్ని సందర్భాలలో, తెలివిగల ప్రజలు, వారు చేయాలనుకొన్న దాని నుండి నిర్బందింప బడవలెనని అనుకొనకపోవుట వలన వారు తత్వవేత్తలు అయినారు. వారు మంచి అనుకొన్న జాబితాను వారు ఏర్పరచు కొంటారు, వారి సొంత జ్ఞానమును గూర్చి వారిని వారు ఒప్పించుకొంటారు. ఈ విధముగా, మంచిది కాని వారి ప్రవర్తనను గూర్చి వారు శుద్ధ మనస్సాక్షి కలిగి ఉంటారు. వారి తత్వాలు సత్యమైనవిగా సమాజములో వృద్ధిచేసికొని, మనుష్యుల మధ్య వారు గౌరవప్రదమైన స్థితిని కాపాడుకొంటారు.

అయినప్పటికి, ఇతరులు ఏమి ఆలోచిస్తున్నారో పట్టించుకొనని ప్రజలు, వారి మనస్సాక్షులలో అపరాధముతో ఇంకా సఖ్యముగా జీవించలేరు. "కీడు మేలనియు మేలు కీడనియు... ఎంచుకొనువారికి శ్రమ" యెషయా 5:20 అని దేవుడు పలికినాడు. "దేవుని ఎరుగుదుమని చెప్పుకొనువారు... తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టు న్నారు" అలాంటి ప్రజల "మనస్సు వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడియున్నవి" తీతు 1:16, 15 అని పౌలు తీతుకు చెప్పినాడు. వారిని వారు సరిగా పరీక్షించుకొనరు. దేవునివాక్య ప్రకారము ఇది మంచి లేక ఇది చెడు అని నమ్మి అతడు, ఆమె తమ జాబితాను నిరంతరం మెరుగుపరచుకొంటారు, తమ ప్రవర్తనను సరిగా కాపాడటమో లేక నిందించటమో చేస్తారు. మనము మంచిని ఎన్నుకొనలేదని అర్థము చేసికొనిన క్రైస్తవులు, మనలను మనము నిందించుకొని క్షమాపణ కొరకు మారుమనస్సుతో దేవుని అడుగుతాము. "మనలో" ఉన్న తప్పును మనం సరిదిద్దు కొంటాము.

మానవులు వారి మనస్సాక్షులలో అపరాధముతో జీవించలేరు. అపరాధము మనుష్యులు "తమ్మును తాము మంచిగా చూచుకొనుటను" దొంగిలిస్తుంది; మహిమ అనగా అర్థమిదే. ఈ విధముగా సాతాను అధిక శక్తివంతులైన దేవుని పిల్లలను దొంగిలించగలుగుతున్నాడు. మహిమ కొరకైన మన సహజ అవసరత యొక్క తృప్తి కొరకు వాడు వివిధములైన ప్రణాళికలను ఇవ్వజూపుతాడు. దేవుడు మనలను సృజింపకముందు, మన మహిమ కొరకు "నిర్ణయించిన" ప్రత్యేక ప్రణాళికను తన మనస్సునందు కలిగియున్నాడు (1 కొరింథీ. 2:7).

అపరాధము, మన మెదుర్కొను ప్రతి పరిస్థితిలోను మనము మంచి అనుకొన్న దానిని ఎన్నుకొనకపోవుట వలన వచ్చు ఫలితము కాదు. ఆదాము, హవ్వలు దేవుని నిబంధన మీరి, ఆయన నుండి వారు దాగుకొనుటకు అపరాధము (దోషారోపణ) కారణమయినది. వారి మనస్సాక్షులలోని అపరాధమును శాంతిపరచు ప్రయత్నములో, వారు ఒకరినొకరు నిందించుకొను ఆట ప్రారంభించినారు. కయీను తన తమ్ముని చంపుటకు అపరాధము కారణమయింది. మానవుల మనస్సాక్షులలోని అపరాధమును బట్టే యేసు సిలువవేయబడవలసి వచ్చినది. పశువుల యొక్కయు, మేకలయొక్కయు రక్తము మనస్సాక్షుల నుండి అపరాధమును తీసివేయలేదు (హెబ్రీ. 10:1-10). మన మనస్సాక్షులలో నుండి అపరాధము తీసివేయబడనంతవరకు క్రైస్తవులలో పరిశుద్ధాత్ముడు నివసించడు (అపో. కార్య. 2:38).

యౌవనస్థులు, వారెందుకు పాపులవుతున్నారో తెలియజేయవలసిన బాధ్యత పెద్దల, బోధకుల, బైబిలు ఉపాధ్యాయుల మరియు క్రైస్తవ తలిదండ్రులపై ఉన్నది. చిన్నపిల్లలు చెడ్డవారైనందున వారు పాపులు కారని అర్థము చేసికొనవలసి యున్నది. అనేకమంది మత ప్రజలు అబద్ధముగా బోధిస్తున్నట్లు వారు పాపములో జన్మించలేదు. ఇది వారి తప్పుకాదు, "మనుష్యులందరు పాపముచేయుటవలన మరణము అందరికి సంప్రాప్తమాయెను" రోమా 5:12. అయినప్పటికి, ఆదామును నిందించుట వలన మనకొరిగేది ఏమి లేదు. దేవుడు మానవులకు ఉండకూడదని కోరుకొనిన సామర్థ్యమును మనమిప్పుడు కలిగియున్నాము, చిన్నపిల్లలు కూడ దానిని కలిగియున్నారు. పిల్లలు వారికివ్వబడిన యౌవ్వన సంవత్సరములలో ఏదో ఒక విషయము దగ్గర చెడును ఎన్నుకొంటారు, అది వారు గమనిస్తారు. కాబట్టి దేవుని జాబితా ప్రకారము ఏది మంచో, ఏది చెడో వారు నేర్చుకొనవలసియున్నది (హెబ్రీ. 5:14). వారు యేసు బోధలద్వారా సరైన సమాచారము పొందకపోయినట్లయితే, వారు వారి తలిదండ్రుల నుండో లేక వారు గొప్పవారనుకొన్న వారినుండో వారి మంచి చెడుల జాబితాను పొందుతారు (యాకోబు 4:17). పరిపక్వత చెందిన ప్రజలందరు చెడుకు బదులు మంచిని ఎన్నుకొను బాధ్యత కలిగియుండవలెనని దేవుడు కోరు కొనుట వలన, మనము దేవుని మంచిచెడుల దైవిక జాబితా ప్రకారము మన ప్రవర్తనను తీర్పుతీర్చునట్లు జాగ్రత్త కలిగియుండవలెను. క్రైస్తవులు విశ్వాసము ద్వారా నీతి మంతులుగా తీర్చబడు బోధతో దీవింపబడియున్నారు, కాబట్టి మనము నేర్చు కొంటుం డగా దోషారోపణను అనుభవించకూడదు (రోమా 4:25; 5:1).

ప్రాముఖ్యముగా, ఈ స్థాయి ఆలోచనే, ఆదాము, హవ్వలను దేవుడు తన సన్నిధి నుండి మరియు "జీవవృక్షము" నుండి పారద్రోలుటకు కారణమైనది. "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యముతో నిత్యము ఇబ్బందిపడుట నుండి మనము స్వతం త్రులమగుటకు మనుష్య లందరు భౌతికముగా మరణించవలెను. మానవులు పాపుల య్యారు, దేవుడు పరిశుద్ధుడు.

దేవుడు పాపముపట్ల ఉగ్రతతో స్పందించుట వలన ఇవి తగిన లక్షణములు కావు (రోమా 2:8). ఒక మనుష్యునిద్వారా పాపము లోకములోనికి ప్రవేశింపక ముందు "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అవసరము లేకపోయినది. ఈ సిద్ధాంతము వెంటనే స్థాపించబడినది. నీతిమంతులుగా తీర్చబడిన విశ్వాసప్రజల జాబితాలో హేబెలు పేరు ఉన్నది (హెబ్రీ. 11:4). రెండవదిగా, మంచి చెడులు వివేచించగలుగు సామర్థ్యముతో, భౌతిక దేహములో మానవులు నిరంతరం జీవించటం దుర్భరమవుతుంది. వారు నిబంధన మీరిన తరువాత భౌతిక మరణము దీవెన అయినది. యేసు మాత్రమే ఆదాము లాంటి శరీరములో జీవిస్తూ ఎప్పుడు చెడును ఎన్నికొనని వాడిగా నిరూపించుకొనినాడు (2 కొరింథీ. 5:21). తేడా ఏమిటంటే, మంచేదో, చెడేదో ఆయన నేర్చుకొనవలసిన అవసరం లేదు, ఆయనకు తెలుసు. అయితే ఆయన మంచిని మాత్రమే చేయవలసియున్నది, ఆయన అది చేసినాడు.

మానవజాతి యొక్క లక్షణములకు జత చేయుటకు సాతాను కారణమయిన ఈ భయంకరమైన అంటురోగమును గుర్తించుటకు, బైబిలు అంతట ఉన్న అనేక లేఖనములలో నుండి కొన్ని క్రిందివ్వబడినవి. దయచేసి గమనించండి: దేవుని మనస్సులో పరిస్థితులు మంచి అవ్వవచ్చును లేక చెడు అవ్వవచ్చును; మధ్యేమార్గం లేదు. క్రైస్తవుల మనస్సులోని కోర్టు, మనము ముందుకు సాగుటకు పచ్చలైటును గాని లేక ఆగిపోవుటకు ఎర్రలైటును గాని చూపించవచ్చును. రెండు రోడ్ల కూడలిలోని సిగ్నల్ లైట్లువలె పసుపులైటు మరొకటి లేదు. ముందుకు వెళ్ళటమా, మానటమా రెండే ఉంటాయి. ఈ విధముగా ఆరోగ్యకరమైన మనస్సు, మనస్సాక్షి పనిచేస్తాయి. బలహీనులు, బలవంతులు అయిన ప్రజలున్నారు. కాని మంచి చెడులు ఎన్నుకొనే విషయములో కాదు. ఇది మౌనముగా నున్న బైబిలు అంశము కాదు.

మేలు కీడులను గూర్చి యోసేపు మాట్లాడినాడు (ఆది. 44:4; 50:20) అతని సహోదరులు తలపెట్టిన కీడును దేవుడు ఇశ్రాయేలీయుల మంచికొరకు ఉద్దే శించినాడు.

వాగ్దానభూమిలో ఇశ్రాయేలీయులను ఉంచిన తరువాత యెహోషువ, మంచిని ఎన్నుకొమ్మని వారిని హెచ్చరించినాడు; లేనిచో వారు నాశనమగువరకు దేవుడు కీడు రాజేయును (యెహోషువ 23:15).

నాబాలు "ఉపకారమునకు అపకారము" (1 సమూయేలు 25:21) ఎలా చేసినాడో దావీదు చెప్పుకొనినాడు.

ఇశ్రాయేలు రాజైన ఆహాబు, యూదా రాజైన యెహోషాపాతుతో, ప్రవక్తయైన మీకా "నన్ను గూర్చి మేలు పలుకక కీడే ప్రవచించునని" 1 రాజులు 22:18 ఫిర్యాదు చేసినాడు.

"నాకు మేలు కలుగునని నేను ఆశించుకొనగా నాకు కీడు సంభవించెను వెలుగు నిమిత్తము నేను కనిపెట్టగా చీకటి కలిగెను" (యోబు 30:26) అని యోబు ఫిర్యాదు చేసినాడు.

కీర్తనలు, సామెతలలో మంచి చెడులను గూర్చి అనేక ప్రకటనలు ఉన్నవి. పాఠములో యెషయా ప్రకటనను మనము చూచినాము. యెషయా 5:20; 7:15, 16 చూడండి.

ఈ అంశముపై యిర్మీయా చాలా వ్యాఖ్యనాలు చేసినాడు. ఒక దానిలో దేవుడిలా ఫిర్యాదు చేసినాడు, "నా జనులు అవివేకులు వారు నన్నెరుగరు, వారు మూఢులైన పిల్లలు వారికి తెలివిలేదు, కీడు చేయుటకు వారికి తెలియును గాని మేలు చేయుటకు వారికి బుద్ధిచాలదు" యిర్మీయా 4:22.

"అప్పుడు మీరు మీ దుష్ ప్రవర్తనను మీరు చేసిన దుష్క్రియలను మనస్సునకు తెచ్చుకొని, మీ దోషములనుబట్టియు, హేయ క్రియలనుబట్టియు మిమ్మును మీరు అసహ్యించుకొందురు" యెహెజ్కేలు 36:31 అని యెహెజ్కేలు వ్యాఖ్యానించి నాడు.

"మీరు బ్రదుకునట్లు కీడు విడిచి మేలు వెదకుడి," "కీడును ద్వేషించి మేలును ప్రేమించుము" ఆమోసు 5:14, 15 అని ఆమోసు చెప్పినాడు.

"యాకోబు సంతతి యొక్క ప్రధానులారా, ఇశ్రాయేలీయుల అధిపతులారా, ఆలకిం చుడి, న్యాయము ఎరిగియుండుట మీ ధర్మమే కదా. అయినను మేలు నసహ్యించు కొని కీడుచేయ నిష్టపడుదురు" మీకా 3:1, 2 అని మీకా ప్రవచించినాడు.

"మీ మాటలచేత మీరు యెహోవాను ఆయాసపెట్టుచు, దేనిచేత ఆయనను ఆయాస పెట్టుచున్నామని మీరడుగుచున్నారే-దుర్మార్గులు యెహోవా దృష్టికి మంచి వారు, వారియందు ఆయన సంతోషపడును... అని చెప్పుకొనుటచేతనే మీరాయ నను ఆయాసపెట్టుచున్నారు" మలాకీ 2:17 అని మలాకీ సంభాషించుచున్నాడు.

మంచి చెడులను గూర్చి యేసు వ్యాఖ్యలను మత్తయి వ్రాసినాడు. మత్తయి 5:45; 7:11, 17, 18; 12:34, 35; 20:15.

పౌలు రోమాకు వ్రాసిన తన పత్రికలో మంచి చెడుల గురించి మాట్లాడినాడు రోమా 3:8; 7:19, 21; 9:11; 12:9; 21:21; 13:3, 4; 14:16 చూడండి. చివరిగా అతడు, "మీరు మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాను" రోమా 16:19 అని వ్రాసినాడు.

"జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండా తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను. అతడు కీడు నుండి తొలగి మేలు చేయవలెను, సమాధానమును వెదకి దాని వెంటాడవలెను" 1 పేతురు 3:10, 11 అని పేతురు కీర్తనాకారుడు చెప్పిన దానిని చెప్పినాడు.

ఈ పాఠము యొక్క ప్రాముఖ్యతను మనపై ముద్రించుటకు పైన చెప్పిన లేఖనములు చేర్చబడినవి. బోధకులు,ఉపాధ్యాయులు ప్రజలు పాపులని చెప్పక ముందు, వారు పాపులెందకయినారో మనము వివరించవలసిన అవసరం ఉన్నది. పిల్లలు పాపులు ఎందుకవుతున్నారో తెలుపుటకు మనము వారికి ఉపదేశించవలెను. పాపమనగానేమిటో, మనమెందుకు పాపులమయ్యామో ఎరుగనంతవరకు మన పాపములను మనము జయించగలమని ఎదురు చూడలేము. మంచి చెడులు ఎరుగుటకు, మానవజాతి దేవునివలె అవ్వకపోయినట్లయితే (ఆది. 3:22), బైబిలు వ్రాయబడవలసిన అవసరం లేదు.